**సంపూర్ణత సంవత్సరము** 01.09.2014

## సంపూర్ణ పవిత్రత - 1

**1. స్వమానము** – నేను బ్రహ్మాబాబా సమానంగా పవిత్ర ఫరిశ్తాను.

– పవిత్రత బ్రాహ్మణ జీవితానికి వరదానము. విశేషమైన ఈ బ్రాహ్మణ జీవితానికి పవిత్రత విశేషమైనది. పవిత్ర సంకల్పాలు బ్రాహ్మణుల బుద్ధికి భోజనము. పవిత్ర దృష్టి బ్రాహ్మణుల కళ్ళకు ప్రకాశము. పవిత్ర కర్మలు బ్రాహ్మణ జీవితానికి విశేషమైన పనులు. పవిత్రమైన సంబంధ సంపర్కములు బ్రాహ్మణ జీవితానికి మర్యాద. పవిత్రత ఆధారంతోటే బ్రహ్మాబాబా 'ఆది దేవ్' లేక 'మొదటి రాకుమారుడు'గా అయ్యారు. కనుక ఫాలో ఫాదర్.

**2. యోగాభ్యాసం** –

**శివ భగవానువాచ** -

1. 'నేను పరమ పవిత్ర ఆత్మను' – సదా ఈ స్వమానంలో స్థితులవ్వండి అప్పుడు పవిత్రత యొక్క పర్సనాలిటీ మరియు అథారిటీ అనుభవం అవుతాయి.
2. మీరు చేసిన మొదటి ప్రతిజ్ఞ – 'ఇతర సాంగత్యాలన్నీ విడిచి నీతోటే తింటాము, నీతోటే కూర్చుంటాము...నాకున్నది ఒక్క శివబాబా, మరెవ్వరూ లేరు.' కావున ఈ ప్రతిజ్ఞపై పూర్తి అటెన్షన్‌ను ఉంచండి అనగా పవిత్రత యొక్క పర్సనాలిటీని ధారణ చెయ్యడము.
3. వరదాత అయిన బాబాను కంబైన్డుగా అనుభవం చెయ్యండి అప్పుడు అపవిత్రత స్వప్నంలోకి కూడా రాలేదు.
4. మీ స్వ స్వరూపము పవిత్రత, స్వధర్మము పవిత్రత, స్వ దేశము పవిత్ర దేశము, స్వరాజ్యము పవిత్ర రాజ్యము.

**3. ధారణ - సంపూర్ణ పవిత్రత**

- పవిత్రత బ్రాహ్మణ జీవితానికి మహనీయమైనది.
- పవిత్రత బ్రాహ్మణ జీవితానికి శ్రేష్ఠ అలంకారము.
- 21 జన్మల ప్రాలబ్ధానికి ఆధారము పవిత్రత.
- ఆత్మ మరియు పరమాత్మల మిలనమునకు ఆధారము పవిత్రత.
- సంగమయుగ సర్వ ప్రాప్తులకు ఆధారము పవిత్రత.

**4. చింతన** -

- సంపూర్ణ పవిత్రత గురించి బాబాకున్న అభిప్రాయము ఏమిటి?
- సంపూర్ణ పవిత్రతలో ఆటంకాలుగా నిలిచేవి ఏవి?
- సంపూర్ణ పవిత్రత కోసం పురుషార్థము?
- సంపూర్ణ పవిత్రత కోసం బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీకుల కొరకు** – ప్రియమైన తపస్వీకులారా! బ్రహ్మాకుమార్–బ్రహ్మాకుమారీ అంటే అర్థము – పవిత్రత పర్సనాలిటీ మరియు రాయల్టీ వారు. ఈ పర్సనాలిటీ విశ్వాన్ని తన వైపుకు ఆకర్షిస్తుంది. ఈ పవిత్రత యొక్క రాయల్టీ ధర్మరాజపురిలో రాయల్టీ లేకుండా విడిపిస్తుంది. ఈ రాయల్టీతో భవిష్య రాయల్ ఫామిలీలోకి వస్తారు. కావున పవిత్రత ధారణలో ఉన్నప్పుడు స్వయంపై స్వయమే చాలా అటెన్షన్‌ను ఉంచుతారు. స్వయాన్ని ఏదో నడిపించడం కాదు, అలసత్వంతో ఉండటం కాదు ఎందుకంటే ధర్మరాజు ఈ విషయంలో ఎవ్వరినీ విడిచిపెట్టరు, పూర్తి లెక్క తీసుకుంటారు.